ANDHRAJYOTHY
ఆంధ్రజ్యోతి
పెద్దపల్లి జిల్లా వార్తలు
5★
గురువారం 4 జనవరి 2024



సింగరేణిని దేశంలో అగ్రగామిగా నిలుపుదాం 8లో..

ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు 8లో..

ఇందిరమ్మ ఇళ్లకే మొగ్గు



- గృహలక్ష్మి ఇళ్లను రద్దు చేసిన ప్రభుత్వం
- జిల్లాలో 2524 గృహాల మంజూరు రద్దు
- ప్రజాపాలనలో దరఖాస్తుల స్వీకరణ

(ఆంధ్రజ్యోతి, పెద్దపల్లి)

రాష్ట్రంలో ఇటీవల అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అభయ హస్తం ఇందిరమ్మ ఇళ్ల పథకానికే మొగ్గు చూపుతున్నది. గత ప్రభుత్వ హయాంలో గృహలక్ష్మి పథకం కింద మంజూరుచేసిన ఇళ్లను రద్దు చేస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. దీంతో జిల్లాలో గత ప్రభుత్వం మంజూరు చేసిన 2,524 ఇళ్లు రద్దు కానున్నాయి. ప్రజాపాలనలో భాగంగా గత నెల 28వ తేదీ నుంచి ఈనెల 6వ తేదీ వరకు గ్రామ, వార్డు సభలను నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. అందులో భాగంగా ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నారు.

ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ తాము అధికారంలోకి వస్తే ఆరు గ్యారంటీ పథకాలతో పాటు వివిధ పథకాలను అమలు చేస్తామని ప్రకటించింది. మొదటి గ్యారంటీ కింద మహాలక్ష్మి పథకాన్ని తీసుకవచ్చింది. ఈ పథకం ద్వారా ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తామని చెప్పి దాన్ని డిసెంబర్ 9వ తేదీ నుంచి అమల్లోకి తీసుకవచ్చింది.

మహిళలకు నెలకు 2500 రూపాయలు వారి ఖాతాల్లో జమ చేస్తామని, 500 రూపాయలకే సబ్సిడీపై వంట గ్యాస్ సరఫరా చేస్తామని ప్రకటించింది. రెండవ గ్యారంటీ రైతుభరోసా కింది పెట్టుబడి సాయాన్ని ఎకరానికి 15 వేలు, కౌలు రైతులకు 15 వేలు, వ్యవసాయ కూలీలకు 12 వేలు ఇస్తామన్నారు. మూడవ గ్యారంటీ ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా సొంత స్థలం కలిగి ఉండి ఇల్లు నిర్మించుకునే వారికి 5 లక్షల రూపాయలు ఇస్తామని, తెలంగాణ ఉద్యమం సందర్భంగా స్వరాష్ట్ర సాధన కోసం పోరాడి కేసుల పాలైన వారికి 250 గజాల ప్రభుత్వ స్థలంతో పాటు ఇంటి నిర్మాణానికి 5 లక్షలు ఇస్తామన్నారు. ఇవేగా కుండా గృహజ్యోతి, యువ వికాసం, చేయూత పథ కాలను అమలు చేస్తామని ప్రకటించింది. ఆ మేరకు ప్రస్తుతం నిర్వహిస్తున్న గ్రామ, వార్డు సభల్లో యువ వికాసం మినహా ఐదు గ్యారంటీ పథకాల అమలుకు ప్రభుత్వం దరఖాస్తులను స్వీకరిస్తున్నది. అందులో చాలామంది ఇందిరమ్మ ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకుంటున్నారు.



పేద, మధ్య తరగతి ప్రజల్లో అసంతృప్తి..

తెలంగాణ వచ్చిన తర్వాత అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్ ప్రభుత్వం పేదల సొంతింటి కల నెరవేర్చేందుకు డబుల్ బెడ్ రూముల ఇళ్లు కట్టిస్తామని హామీ ఇచ్చింది. రెండు పర్యాయాలు అధికారంలో ఉన్నా కూడా ఆ పథకం విజయవంతం కాలేదు. దానిపై పెద్దఎత్తున విమర్శలు రావడం, పేద, మధ్య తరగతి కుటుంబాలు ప్రభుత్వంపై తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేయడంతో నాలుగు మాసాల క్రితం గృహలక్ష్మి పథకాన్ని అమల్లోకి తీసుకవచ్చింది.

ఈ పథకం ద్వారా సొంత స్థలం ఉండి ఇల్లు నిర్మించుకునే వారికి 3 లక్షల రూపాయలు ఇస్తామని ప్రకటించింది. ప్రతి నియోజకవర్గానికి 3 వేల చొప్పున జిల్లాకు 8,475 ఇళ్లను కేటాయించారు. సెప్టెంబర్‌లో ఐదు రోజులపాటు దరఖాస్తులు స్వీకరించారు. జిల్లావ్యాప్తంగా పెద్దపల్లి నియోజకవర్గంలో 3 వేల ఇళ్లకు 15,389 దరఖాస్తులు రాగా, అందులో 11,291 మందిని అర్హులుగా గుర్తించి 31 మందికి ఇళ్లు మంజూరు చేశారు. రామగుండం నియోజకవర్గంలో 3 వేల ఇళ్లకు 7,472 దరఖాస్తులు రాగా, 4,642 వందిని గుర్తించి 1338 ఇళ్లు మంజూరు చేశారు. మంథని నియోజకవర్గంలో జిల్లా పరిధిలో 1500 ఇళ్లకు 8,725 దరఖాస్తులు రాగా, 454 ఇళ్లు మంజూరు చేశారు. ధర్మ పురి నియోజకవర్గ పరిధిలోని ధర్మారం మండలానికి 975 ఇళ్లు కేటాయించగా 2,230 దరఖాస్తులు వచ్చాయి.

ఇందులో 2,022 మందిని అర్హులుగా గుర్తించి 701 ఇళ్లు, మొత్తం 2524 ఇళ్లు మంజూరు చేశారు. లబ్ధిదారులను బీఆర్ఎస్ పార్టీకి చెందిన ఎమ్మెల్యేలకు, ఎమ్మెల్యేలు లేనిచోట ఇన్‌చార్జి మంత్రులు, ఇతర ప్రజాప్రతినిధులకు బాధ్యత అప్పగించడంతో ఎక్కువగా ఆ పార్టీకి చెందిన వారికే ఇళ్లు మంజూరు చేశారని భావించిన ప్రభుత్వం మొత్తం ఇళ్లను రద్దు చేసింది. తాజాగా గ్రామ, వార్డు సభల ద్వారా వస్తున్న దరఖాస్తులను పరిశీలన చేసి అర్హులను గుర్తించి దశల వారీగా ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని ప్రభుత్వం భావిస్తున్నది.

ఎన్నికల్లో అత్యధిక ఖర్చు కోరుకంటి చందర్‌దే..

పెద్దపల్లి, జనవరి 3 (ఆంధ్రజ్యోతి): నెల రోజుల క్రితం జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ప్రచార ఖర్చు అత్యధికంగా రామగుండం నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి కోరుకంటి చందర్ 36 లక్షల 43 వేల 32 రూపాయలు పెట్టారు. ఈమేరకు బుధవారం జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ ఒక ప్రకటన విడుదల చేశారు. రామగుండంలో బీఎస్పీ అభ్యర్థి అంబటి నరేష్ యాదవ్ రూ.4,71,598, బీజేపీ అభ్యర్థి కందుల సంధ్యారాణి రూ. 21,33,817, బీఆర్ఎస్ అభ్యర్థి కోరుకంటి చందర్ 36,43,032, కాంగ్రెస్ అభ్యర్థి రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్ రూ.31,86,398, తెలంగాణ లేబర్ పార్టీ అభ్యర్థి గొర్రె రమేష్ రూ.67,500, విద్యార్థుల రాజకీయ పార్టీ అభ్యర్థి తమ్మెర మన్‌మోహన్ రూ. 8,61,360, జన శంఖారావం పార్టీ అభ్యర్థి పారువెల్లి జీవన్‌రావు రూ.2,62,175, పిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండియా అభ్యర్థి పెరుమాండ్ల వేద భూషణ్ రూ.48,110, డీఎస్పీ అభ్యర్థి పులిపాక రాజ్ కుమార్ రూ.37,500, ఎస్‌బీపీ అభ్యర్థి వేముల అశోక్ రూ.2,47,595, బీఎస్పీ పార్టీ అభ్యర్థి శీలం శ్రీనివాస్ రూ.29,600, ఏడీఆర్‌పీ అభ్యర్థి సామల అరవింద్ రూ.30 వేలు వెచ్చించాడు. స్వతంత్ర అభ్యర్థులు కాంపెల్లి రఘుబాబు రూ. 19,743, గుడిమల్ల కీర్తి కాంత్ రూ.20 వేలు, నీరటి శంకర్ రూ.7,600, నెలికంటి రాము రూ.43,060, పెద్దపల్లి సందీప్ రూ. 2,60,300, బోడాస్ చంద్రశేఖర్ రూ.10 వేలు, మంచికట్ల దయాకర్ రూ.4,73,120, మహమ్మద్ షాకీర్ బాబా రూ.16,660, లింగాల శంకర్ రూ.8,600, సోమారపు సత్యనారాయణ రూ.19,11,120 ఖర్చు చేశారు. పెద్దపల్లి నియోజకవర్గంలో చింతకుంట విజయరమణారావు రూ.29,91,861, బీఎస్పీ అభ్యర్థి దాసరి ఉష రూ.19,25,291, బీఆర్ఎస్ అభ్యర్థి దాసరి మనోహర్ రెడ్డి రూ. 16,62,442, బీజేపీ అభ్యర్థి దుగ్యాల ప్రదీప్ కుమార్ రూ. 20,74,600, డీఎస్పీ అభ్యర్థి బచ్చలి ఆమని రూ. 1,00,500, పిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండియా అభ్యర్థి గాగిరెడ్డి డిలేశ్వర్‌రెడ్డి రూ.42,200, న్యూఇండియా పార్టీ అభ్యర్థి జనగామ తిరుపతి రూ. 14,980, బీఎస్పీ పార్టీ అభ్యర్థి దొంతరవేన రాజ్‌కుమార్ రూ.10 వేలు, స్వతంత్ర అభ్యర్థులు కారపూరి నరేష్ కుమార్ రూ. 27,800, కొక్కిన దేవందర్‌గౌడ్ రూ.10వేలు, గుంటి కుమార స్వామి రూ.85,940, చిలుక ఆనంద్ రూ.17వేలు, చింతపండు అనిల్ రూ. 1,84,200, నూకల నవీన్ రూ.18,320, పెద్దపల్లి శ్రావణ్ రూ.1,38,028, పెండ్యాల సురేందర్ రూ.19,710, బూతగడ్డ నరేష్ రూ.22,560 వెచ్చించారు. మంథని నియోజకవర్గంలో బీఎస్పీ అభ్యర్థి చల్లా నారాయణరెడ్డి రూ. 23,89,872, బీజేపీ అభ్యర్థి చంద్రుపట్ల సునీల్‌రెడ్డి రూ.17,68,721, కాంగ్రెస్ అభ్యర్థి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు రూ.32,54,794, బీఆర్ఎస్ అభ్యర్థి పుట్ట మధూకర్ రూ.33,74,558, ఏఐఎఫ్‌బీ అభ్యర్థి సాగి అజిత్ కుమార్ రూ.24,973, ఏడీఆర్‌పీ అభ్యర్థి అర్ల నాగరాజు రూ. 9,500, టీఎల్‌పీ అభ్యర్థి ఇరుగురాల సంతోష్ రూ.29,359, ఆజాద్ పార్టీ అభ్యర్థి కె మహేందర్ రూ.5వేలు, డీఎస్పీ అభ్యర్థి చిట్యాల శ్రీనివాస్ రూ.1,50,211, ప్రజ్యారాజ్య సమితి పార్టీ అభ్యర్థి దుర్గం నాగేశ్వర్‌రావు రూ.66,177, బీఎస్పీ అభ్యర్థి నూనె సంజీవ్ రూ.12,700, స్వతంత్ర అభ్యర్థులు అరికిల్ల రామక్రిష్ణ రూ.50,536, గట్టు కిషన్ కుమార్ రూ.14,500, గొరిగె కిరణ్ కుమార్ రూ.5 వేలు, చల్ల లక్ష్మన్ రూ.74 వేలు, నూనె రాజేశం రూ. 1,57,295, పోతుల అన్వేష్ రూ.19 వేలు, పోతుల రాజేష్ ఖన్నా రూ.2,23,000, బుట్టి దామోదర్ రూ.1,26,025, మాడెం వెంకటేష్ రూ.9 వేలు, రానవేని లక్ష్మన్ రూ. 15,732లు వెచ్చించారని పేర్కొన్నారు.

అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు

- 'ప్రజా పాలన' దరఖాస్తులను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలి
- కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

మంథని రూరల్, జనవరి 3: ప్రజా పాలన కార్యక్రమం ద్వారా వచ్చే దరఖాస్తులను పరిశీలించి నిర్దేశిత ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం అర్హులందరికీ పథకాలను అమలుచేస్తామని కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ అన్నారు. బుధవారం కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ మంథని మండలం ఎక్లాస్‌పూర్ గ్రామంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన దరఖాస్తు స్వీకరణ కార్యక్రమాన్ని పరిశీలించారు. ప్రభుత్వ గ్యారంటీలతో పాటు, ఇతర సమస్యలపై దరఖాస్తులు స్వీకరిస్తున్నామని, ఇతర దరఖాస్తుల స్వీకరణకు ప్రత్యేక కౌంటర్ ఏర్పాటుచేశామని, జిల్లా యంత్రాంగం పరిధిలో ఉన్న సమస్యలు అన్నిటినీ పరిష్కరించేందుకు చిత్తశుద్ధితో కృషి చేస్తామని కలెక్టర్ తెలిపారు. ప్రజా పాలన కార్యక్రమానికి వచ్చిన ప్రజలతో కలెక్టర్ మాట్లాడారు. ప్రభుత్వ గ్యారెంటీ పథకాలకు దరఖాస్తు చేసుకుంటున్న వివరాలను అడిగితెలుసుకున్నారు. గ్యారంటీ పథకాలతో పాటు ఏ ఇతర అంశంపై ప్రజలు అధికంగా దరఖాస్తు సమర్పిస్తున్నారనే అంశాన్ని అడిగితెలుసుకున్నారు. రేషన్ కార్డుల కోసం అధికంగా దరఖాస్తులు వస్తున్నాయని తెలుసుకున్న కలెక్టర్ ప్రత్యేక కౌంటర్ ద్వారా సదరు దరఖాస్తులను స్వీకరించి వివరాలు కంప్యూటర్లో నమోదు చేయాలని సూచించారు. ప్రజాపాలన కేంద్రాలకు వచ్చి సమర్పించే ప్రతి దరఖాస్తును తీసుకోవాలని, దరఖాస్తులను తిరస్కరించడానికి వీలు లేదని ఆయన పేర్కొన్నారు. ఎక్లాస్‌పూర్‌లో డిగ్రీ, పోస్ట్‌గ్రాడ్యుయేషన్ చదివి పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న యువకులకు ఉపయోగపడేలా రీడింగ్ రూమ్ ఏర్పాటు చేయడానికి ఒక గదిని ఎంపిక చేయాలని, అవసరమైన పుస్తకాలు, ఇతర సామగ్రి అందిస్తామని సర్పంచ్‌కు సూచించారు. మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను సందర్శించిన కలెక్టర్ విద్యార్థులకు పాఠశాలలో అందిస్తున్న భోజన నాణ్యత వివరాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు ఇంటి వద్ద కొంత సమయం చదువుకోవాలని, జీవితంలో నిర్దేశించుకున్న లక్ష్య సాధనకు చిత్తశుద్ధితో కృషి చేయాలని కలెక్టర్ విద్యార్థులకు సూచించారు. ఈ పర్యటనలో కలెక్టర్ వెంట ఎంపీపీ కొండా శంకర్, సర్పంచ్ సదానందం, ప్రజాప్రతినిధులు, ముఖ్య ప్రణాళిక అధికారి గంప రవీందర్, సంబంధిత అధికారులు, అంగన్‌వాడీ, ఆశా కార్యకర్తలు, రెవెన్యూ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ఎలిగేడు, జనవరి 3 : ప్రజాపాలన గ్రామసభల్లో వచ్చే దరఖాస్తులను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో నమోదుచేయాలని అదనపు కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్‌లాల్ సంబంధింత అధికారులకు సూచించారు. బుధవారం అదనపు కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్‌లాల్ మండలంలోని బురహాన్‌మియాపేట్‌లో ఏర్పాటుచేసిన ప్రజాపాలన దరఖాస్తులను స్వీకరణ కార్యక్రమాన్ని క్షేత్రస్థాయిలో తనిఖీ చేశారు. ప్రజాపాలన కార్యక్రమంలో ఇప్పటివరకు స్వీకరించిన దరఖాస్తులు ఎన్ని, ఎక్కువగా ప్రజలు ఏపథకం కోసం దరఖాస్తు చేసుకున్నారనే వివరాలు గురించి అదనపు కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్‌లాల్ అడిగి తెలుసుకున్నారు. వచ్చే ప్రతి దరఖాస్తును కంప్యూటర్‌లో నమోదు చేయాలని అదనపు కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్‌లాల్ తెలిపారు. నిర్దేశించిన వివిధ పథకాలతో పాటు ఇతర అంశాలపై ప్రజలు అందించే దరఖాస్తులను సైతం తప్పనిసరిగా స్వీకరించాలని, రేషన్‌కార్డుల కోసం వచ్చే దరఖాస్తులను ప్రత్యేక కౌంటర్ ద్వారా తీసుకోవాలని అదనపు కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్‌లాల్ పేర్కొన్నారు. ప్రజలు సమర్పించే ప్రతి దరఖాస్తుకు తప్పనిసరిగా రశీదు అందించాలని, దరఖాస్తుదారులు ఏయే దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం గ్రామసభ మొదలైనప్పటి నుంచి జనవరి 6వరకు ఉంటుందని, గ్రామసభలో తమ దరఖాస్తులను అందజేయనివారు గ్రామపంచాయతీ కార్యాలయంలో అందజేయాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు, అంగన్‌వాడీ, ఆశా కార్యకర్తలు, రెవెన్యూ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.



దరఖాస్తును పరిశీలిస్తున్న కలెక్టర్

రామగుండం సీపీగా ఎల్ఎస్ చౌహాన్

- ఉమెన్ సేఫ్టీ వింగ్‌కు రెమా రాజేశ్వరి బదిలీ



డీఎస్ చౌహాన్

కోల్‌సిటీ, జనవరి 3: రామగుండం పోలీస్ కమిషనర్‌గా ఎల్ఎస్ చౌహాన్ నియమితులయ్యారు. జోగులాంబ జోన్-7 డీఐజీగా పనిచేస్తున్న ఆయనను రామగుండం పోలీస్ కమిషనర్‌గా నియమిస్తూ బుధవారం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతకుమారి ఆదేశాలు జారీ చేశారు. రామగుండం సీపీగా పనిచేస్తున్న రెమా రాజేశ్వరి ఉమెన్ సేఫ్టీ వింగ్ డీఐజీగా బదిలీ అయ్యారు. ఎల్ఎస్ చౌహాన్ 2009బ్యాచ్ ఐపీఎస్ అధికారి. రామగుండం కమిషనర్‌గా నియమితులైన ఎల్ఎస్ చౌహాన్ గతంలో గోదావరిఖని సబ్‌డివిజన్ డీఎస్పీగా పనిచేశారు. 2001నవంబరు 4వ తేది నుంచి 2004 జూన్ 2వ తేది వరకు ఆయన డీఎస్పీగా పనిచేశారు. తూర్పు డివిజన్‌లో మావోయిస్టు కార్యకలాపాలు తీవ్రంగా ఉన్న సమయంలో ఆయన ఇక్కడ డీఎస్పీగా సమర్థవంతంగా పని చేశారు. ముఖ్యంగా రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో పలు కీలక కేసుల పరిష్కారంలో ఆయన ప్రతిభ కనబరిచారు.

'పది' ఫలితాల్లో మంచి మార్కులు సాధించాలి

- డీఈవో మాధవి

కాల్వశ్రీరాంపూర్, జనవరి 3: విద్యార్థులు తరగతి పరీక్షల్లో మంచి మార్కులు సాధించాలని డీఈవో మాధవి అన్నారు. మండలంలోని తారుపెల్లి ఉన్నత పాఠశాలలో గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా 10వ తరగతి విద్యార్థులతో మాట్లాడుతూ రాబోయే 10వ తరగతి పరీక్షల్లో విద్యార్థులు జిల్లాలో మంచి మార్కులు సాధించి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలన్నారు. ఉపాధ్యాయులు కూడా 10వ తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు తీసుకుని వారికి ఉత్తమ బోధన చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి రాజన్న, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సావిత్రిబాయి పూలే సేవలు చిరస్మరణీయం

- జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్



కార్యక్రమంలో మాట్లాడుతున్న జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధు

పెద్దపల్లి కల్చరల్, జనవరి 3 : భారతదేశపు తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే అని, ఆమె సేవలు మర్చిపోలేనివని జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్ అన్నారు. జిల్లా కేంద్రంలోని అమర్‌చంద్ కళ్యాణ మండపంలో ఆల్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో జరిగిన సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై చిత్రపటాలకు పూలమాలవేసి మాట్లాడారు. ప్రతి మహిళా మరో సావిత్రిబాయి పూలేగా సామాజిక సేవ చేయాలని కోరారు. అనంతరం కాళేశ్వరం జోనల్ లెవల్ 200మంది ఉత్తమ మహిళా ఉద్యోగులకు ఆత్మీయ సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు శంకర్, పలువురు ఉద్యోగులు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమాలు

- రామగుండం పోలీస్ కమిషనర్ రెమా రాజేశ్వరి



కోల్‌సిటీ, జనవరి 3: విద్యార్థులు, యువకుల్లో అవగాహన కల్పించేందుకే పాఠశాలలు, కళాశాల స్థాయిల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్టు రామగుండం పోలీస్ కమిషనర్ రెమా రాజేశ్వరి పేర్కొన్నారు. బుధవారం సైబర్ జాగృకత దివస్ కార్యక్రమంలో భాగంగా పెద్దపల్లి,మంచిర్యాల జోన్ పరిధిలో పాఠశాలలు, కళాశాలల్లో ఆర్థిక నేరాలు, సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించామన్నారు. ఈ అవగాహన కార్యక్రమాల్లో ఓటీపీ ఫ్రాడ్స్, బయోమెట్రిక్, క్రెడిట్ కార్డ్స్, రిలేటెడ్‌కార్డ్స్, ఇన్వెస్ట్‌మెంట్ ఫ్రాడ్స్, ఫెడెక్స్ కొరియర్, ఫ్రాడ్స్‌లోన్ యాప్, నకిలీ సిమ్‌కార్డుల గురించి తెలిపామన్నారు. సైబర్ నేరాలకు గురైతే సైబర్‌క్రైమ్ వెబ్‌సైట్, సైబర్ క్రైమ్ టోల్‌ఫ్రీ నంబరు 1930 గురించి తెలిపామన్నారు. సెల్‌ఫోన్ వల్ల ఎన్ని ఉపయోగాలున్నాయో అన్ని అనర్థాలు కూడా జరుగుతున్నాయని, ఎప్పుడూ అప్రమత్తంగా ఉండాలన్నారు. ఆన్‌లైన్ ఫోన్ల వినియోగంతో సైబర్ మోసాలు పెరుగుతున్నాయని, మోసగాళ్ల ఉచ్చులోపడి నష్టపోకుండా ఉండాలని, తమ ఇంటికి వెళ్లాక విద్యార్థులు తల్లిదండ్రులకు, బంధువులకు, పొరుగు వారికి అవగాహన కల్పించాలన్నారు. క్రెడిట్ కార్డు లిమిట్ పెంచుతామని మెసేజ్, కాల్స్ వస్తే నమ్మవద్దని, లింక్స్ క్లిక్ చేయవద్దన్నారు. లింక్ క్లిక్‌చేస్తే సైబర్ నేరగాళ్లు డబ్బులు కాజేస్తారన్నారు. నమ్మదగిన వెబ్‌సైట్లలో మాత్రమే షాపింగ్ చేయాలని, తక్కువ ధరకు వస్తుందని కొనుగోలు చేయడానికి క్రెడిట్, డెబిట్ కార్డ్ వివరాలు తెలిజేసి మోసాలకు గురికావద్దన్నారు. క్రెడిట్, డెబిట్‌కార్డు స్వైప్ చేసినప్పుడు పిన్ స్వయంగా ఎంటర్ చేయాలని, పిన్, ఓటీపీ ఎవరికి తెలియజేవద్దన్నారు. కొత్తగా టాస్క్ పేరుతో సైబర్ మోసాలకు పాల్పడుతున్నారని, ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలను ఫాలో అవుతూ వాటిని ఓపెన్ చేసి స్క్రీన్‌షాట్ పంపితే డబ్బులు పంపుతామంటారని, యూట్యూబ్ వీడియోలు లైక్‌చేయడం, హోటళ్లు, రెస్టారెంట్‌లకు రేటింగ్ ఇవ్వడం, సినిమా రివ్యూలకు రేటింగ్ ఇస్తే డబ్బులు ఇస్తామని టాస్క్ ఇస్తూ మోసాలకు గురికావడమేనని సీపీ తెలిపారు.


కోల్‌సిటీటౌన్, జనవరి 3: ప్రస్తుత సమాజంలో సైబర్ మోసాలు విపరీతంగా పెరిగాయని ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని సైబర్ సెక్యూరిటీ బ్యూరో సీఐ మహేందర్, సైబర్ క్రైమ్ ఇన్‌స్పెక్టర్ రహీమ్ పాషా అన్నారు. జాగృతి దివస్ కార్యక్రమంలో భాగంగా బుధవారం గోదావరిఖనిలోని యూనివర్సిటీ పీజీ కళాశాల, ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో సైబర్ నేరాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఎస్ఐ సమ్మయ్య, సౌజన్య, సిబ్బంది, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

యైటింక్లయిన్‌కాలనీ, జనవరి 3: జాగృతి దివస్ కార్యక్రమంలో భాగంగా కేకే నగర్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు టూటౌన్ సీఐ వేణుగోపాల్ అవగాహన కల్పించారు. పాఠశాల ఆవరణలో జరిగిన కార్యక్రమంలో సీఐ మాట్లాడారు.

మంథని : సైబర్ నేరాలపై జాగ్రత్తగా ఉండాలని ఎస్ఐ కిరణ్‌కుమార్ సూచించారు. బుధవారం సైబర్ జాగృతి దివస్‌లో భాగంగా పట్టణంలోని సాంఘీక సంక్షేమ బాలుర గురుకుల కళాశాలలో ఎస్ఐ విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు.







బీర్‌పూర్ ఘాట్‌రోడ్డుపై ఇరుక్కుపోయిన బస్సులు

బీర్‌పూర్,జనవరి 3: బీర్‌పూర్ ఘాటు రోడ్డుపై రెండు బస్సులు బుధవారం ఇరుక్కుపోయాయి. జగిత్యాల నుంచి బీర్‌పూర్ వైపు ఓ ప్రైవేట్ బస్ వెళుతుండగా కడెం నుంచి జగిత్యాలకు వెళ్లే పల్లెవెలుగు బస్సు ఎదురుగా వచ్చింది. ఆ ప్రాంతంలో రోడ్డు ఇరుకుగా ఉంది. సీసీ రోడ్డుకు ఇరు పక్కలా బస్సులు దింపుకునేందుకు స్థలం లేక పోవడంతో ఏ బస్సు ఎటు వైపు వెళ్లాలి అనేది అర్థం కాక అర గంట పాటుగా డ్రైవర్లు నానా తంటాలు పడ్డారు. ప్రైవేట్ బస్సు గుట్ట దిగుతుండడం, ఆర్టీసీ బస్సు గుట్ట ఎక్కుతుండగా నిలిచిపోయాయి. ఏ మాత్రం తేడా వచ్చినా బస్సులు లోయలో పడే ప్రమాదం ఉంది. అరగంటపాటు ప్రయత్నించిన తర్వాత బస్సులు వెళ్లాయి. తమ ప్రాణాలను గుప్పిట్లో పెట్టుకొని ఉన్నామని ప్రయాణికులు ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఆర్ అండ్ బీ అధికారులు స్పందించి రోడ్డు వెడెల్పు చేయాలని కోరారు.


ఘాట్‌రోడ్డుపై నిలిచిపోయిన బస్సులు

టెట్‌తో సంబంధం లేకుండా పదోన్నతులు కల్పించాలి


సబ్ కలెక్టర్ కార్యాలయ ఏవోకు వినతిపత్రం అందజేస్తున్న ఉపాధ్యాయులు

మెట్‌పల్లి, జనవరి 3: టెట్‌తో సంబంధం లేకుండా పదోతన్నతులు కల్పించాలని ఉపాధ్యాయ సంఘాల ఐక్య వేదిక నాయకులు సబ్ కలెక్టర్ కార్యాలయ ఏవోకు బుధవారం వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ఐక్యవేదిక కన్వీనర్ తులసి ఆగమయ్య, కోకన్వీనర్లు అంకతి లింగారెడ్డి, జిల్లా యూటీఎఫ్ అధ్యక్షుడు శ్యామ్‌సుందర్, నాయకులు లావుడ్య రాజు, జరుపుల సుధాకర్, వహీద్, విజయభాస్కర్, పులి రమేష్, రవిబాబు, సరిత, ప్రమీల పాల్గొన్నారు.

కోరుట్లలో నమ్మాళ్వార్ పరమపదోత్సవం


ప్రత్యేక పూజలు చేస్తున్న అర్చకులు

కోరుట్ల, జనవరి 3: పట్టణంలోని పురాతన వేంకటేశ్వర ఆలయంలో నిర్వహిస్తున్న ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా నమ్మాళ్వార్ పరమ పదోత్సవాన్ని బుధ వారం నిర్వహించారు. ఈ సందర్భంగా వేదపండితుడు బీర్నంది నర్సింహా చారి ఆలయంలో ప్రత్యేక పూజలను నిర్వహించారు. అర్చన అభిషేకాలను నిర్వహించారు. మనిషి మరణించిన తరువాత జరిగే విషయాలను భక్తులకు వివరించారు. కార్యక్రమంలో ఆలయ ఈవో విక్రం, సిబ్బంది నర్సయ్యతోపాటు అర్చకులు పాల్గొన్నారు.

పల్లె దవాఖానా సేవలను వినియోగించుకోవాలి


పల్లె దవాఖానాను పరిశీలిస్తున్న కేంద్ర బృందం సభ్యులు

రాయికల్, జనవరి 3: పల్లె దవాఖానాలో సేవలను జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి పి శ్రీధర్ అన్నారు. మండలంలోని కట్కాపూర్ పల్లె దవాఖానాను కేంద్ర నాణ్యత ప్రమాణాల బృందం సభ్యులు ఎస్ శ్రీలక్ష్మి, ప్రేమాన్సు బుధవారం సందర్శించారు. పల్లె దవాఖానాలో అందించే ఆరోగ్య సేవలను పరిశీలించారు. కిశోర బాలికలకు అందించే సేవలు, కుటుంబ నియంత్రణ, పుట్టిన పిల్లలకు అందించే సేవలు, అంటు వ్యాధుల నియంత్రణ, సాధారణ వ్యాధుల నియంత్రణ, సాధారణ వ్యాధుల నియంత్రణ గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఉప వైద్యాధికారి శ్రీనివాస్, సర్పంచ్ రాజమౌళి, మెడికల్ ఆఫీసర్ కస్తూరి సతీష్, అంజిత్ రెడ్డి, డీపీవో స్వామి, నేషనల్ క్వాలిటీ మేనేజర్ నాగరాజు, హెచ్ఈవో శ్రీనివాస్, సూపర్‌వైజర్ శ్రీధర్, సీహెచ్‌వో ప్రమీళ, ఎంఎల్‌హెచ్‌పి శ్రీధర్, రాహుల్, ఝాన్సీ, ఏఎన్ఎం భాగ్యలక్ష్మి, లలిత, విజయలక్ష్మి పాల్గొన్నారు.

ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

ఎల్లారెడ్డిపేట, జనవరి 3: ఎలాంటి అనుమతి లేకుండా ఇసుకను తరలిస్తున్న మూడు ట్రాక్టర్లను ఎల్లారెడ్డిపేట మండలం హరిదాస్‌నగర్ గ్రామ శివారులో పట్టుకున్నామని ఎస్ఐ రమాకాంత్ బుధవారం తెలిపారు. అక్రమంగా ఇసుకను రవాణా చేస్తున్నారనే సమాచారంతో స్టేషన్ హౌస్ అధికారులు రవీందర్‌రెడ్డి, సత్యనారాయణ హరిదాస్‌నగర్ గ్రామ శివారులోని వాహన తనిఖీలు నిర్వహించారన్నారు. ఈ సందర్భంగా ఎలాంటి అనుమతులు లేకుండా ఇసునకు తరలిస్తున్న మూడు ట్రాక్టర్లను వారు పట్టుకున్నారని తెలిపారు .ట్రాక్టర్లను పోలీస్ స్టేషన్‌కు తరలించి సీజ్ చేసి వాహన డ్రైవర్లు గడ్డం భార్గవ్, పులి కిషన్, కూడలి అశోక్‌తో పాటు యజమానులపై కేసు నమోదు చేశామని చెప్పారు. అనుమతి లేకుండా ఇసుకను తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ రమాకాంత్ హెచ్చరించారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

పెగడపల్లి, జనవరి 3: మండలంలోని బతికెపల్లి గ్రామానికి చెందిన క్యాస సంజీవ్ (37) అనే వ్యక్తి మంగళవారం రాత్రి గ్రామశివారులో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. సంజీవ్ గ్రామం నుంచి జగిత్యాల వెళ్తుండగా బతికెపల్లి శివారులో ద్విచక్రవాహనం అదుపుతప్పి కిందపడిపోయాడు. దీంతో తీవ్రగాయాలతో అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడి బావమరిది మల్లయ్య ఫిర్యాదు మేరకు బుధవారం కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ సీహెచ్ సతీష్ తెలిపారు.

యువకుడి ఆత్మహత్య

పెద్దపల్లి రూరల్, జనవరి 3: చదువుకొమ్మని తల్లిదండ్రులు మందలించారని ఓ యువకుడు ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. పెద్దపల్లి మండలంలోని గౌరెడ్డిపేట గ్రామానికి చెందిన పాపినేని శివమణి(19) ఇంటర్ చదువుతున్నాడు. మంచిగా చదువుకోవాలని తల్లిదండ్రులు మందలించడంతో మంగళవారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో శివమణి పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడి తల్లి స్వప్న ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పెద్దపల్లి ఎస్ఐ మహేందర్ తెలిపారు.

బొట్లవనపర్తిలో ఒకరి హత్య

ధర్మారం, జనవరి 3: మండలంలోని బొట్లవనపర్తి గ్రామానికి చెందిన వాలుక మల్లేష్(45)అనే వ్యక్తి హత్యకు గురయ్యాడు. పెద్దపల్లి సీఐ అనిల్ కుమార్ కథనం ప్రకారం.. బొట్లవనపర్తి గ్రామానికి చెందిన వాలుక మల్లేష్ మంగళవారం తెల్లవారుజాము 2గంటల సమయంలో బయటకు వెళ్లాడు. అతని ఆచూకీ కోసం కుటుంబ సభ్యులు గాలించారు. బుధవారం ఉదయం గ్రామ శివారులోని వ్యవసాయ బావిలో మల్లేష్ మృతదేహం పడి ఉంది. మృతదేహాన్ని బయటకు తీసి చూడగా అతని గొంతు, కడుపు భాగంలో పదునైన ఆయుధంతో కోసి చంపినట్టుగా ఉంది. మృతునికి కుమార్తె, కుమారుడు ఉన్నారు. మల్లేష్ ప్రతి రోజు పెద్దపల్లిలో భవన నిర్మాణ పనికి వెళ్తుంటాడు. తన భర్తను అదే గ్రామానికి చెందిన అకారి అంజయ్య హత్య చేసినట్టు అనుమానంగా ఉందని భార్య రజిత పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ మేరకు బుధవారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు సీఐ అనిల్‌కుమార్ తెలిపారు. సంఘటన స్థలాన్ని సీఐ పరిశీలించారు. ఆయన వెంట ధర్మారం ఎస్సై సత్యనారాయణ ఉన్నారు.

హాస్టల్ విద్యార్థులపై దాడి : నిందితుల రిమాండ్

కరీంనగర్ క్రైం, జనవరి 3: కరీంనగర్‌లోని రాంనగర్ ఎస్సీ హాస్టల్ విద్యార్థులను కర్రలు, రాళ్లతో కొట్టిన నిందితులపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించామని రెండో టౌన్ పోలీసులు తెలిపారు. డిసెంబరు 31న రాంనగర్ హాస్టల్ వద్ద జరిగిన గొడవను దృష్టిలో పెట్టుకుని మంగళవారం రాత్రి 11:30 గంటలకు రాంనగర్‌కు చెందిన సాయిరాం, నాగరాజు, అరుణ్, సిద్ధార్థ, మధు, రవిప్రసాద్, శ్రీధర్, ఈశ్వర్, పవన్‌లు రాంనగర్ ఎస్సీ హాస్టల్‌లోకి అక్రమంగా ప్రవేశించి విద్యార్థులు వేల్పుల మధు, మరికొంత మంది విద్యార్థులను కర్రలు, రాళ్లతో కొట్టారు. ఇదే సమయంలో వాచ్‌మన్ అడ్డురాగా అతడి తలపై కర్రలతో కొట్టారు. ఈ మేరకు బాధితుడు వేల్పుల మధు ఫిర్యాదుతో 9 మంది నిందితులపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి, రిమాండ్‌కు తరలించామని పోలీసులు తెలిపారు.

ఇడ్లీ బండిని ఢీకొట్టిన లారీ

● పలువురికి స్వల్ప గాయాలు ● తప్పిన ప్రమాదం


ఇడ్లీ బండికి ఢీకొట్టి బోల్తాపడిన లారీ

సిరిసిల్ల క్రైం, జనవరి 3: సిరిసిల్ల-కరీంనగర్ ప్రధాన రహదారిలో రగుడు ఎల్లమ్మ ఆలయం వద్ద బుధవారం ఉదయం అతివేగంగా వచ్చిన ఓ లారీ అదుపుతప్పి ఇడ్లీ బండిని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఇడ్లీ బండి ఎగిరిపడడంతో సామగ్రి చెల్లాచెదురైంది. అప్పటికే ప్రమాదాన్ని గుర్తించిన చిరువ్యాపారితో సహా అక్కడ టిఫిన్ చేస్తున్న వారంతా పరుగెత్తారు. అయినప్పటికీ పలువురికి స్వల్ప గాయాలయ్యాయి. ఇడ్లీ బండికి ఢీకొట్టిన లారీ రోడ్డుపై పల్టీలు కొట్టింది. లారీ నుజ్జునుజ్జయ్యింది. గాయాలపాలైన క్షతగాత్రులను చికిత్స కోసం జిల్లా ఆస్పత్రికి తరలించారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు సిరిసిల్ల టౌన్ సీఐ ఉపేందర్ తెలిపారు.

7న ఉమ్మడి జిల్లా సీనియర్ ఖో-ఖో జట్ల ఎంపిక పోటీలు

కరీంనగర్ స్పోర్ట్స్, జనవరి 3: జిల్లా ఖో-ఖో అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థాయి సీనియర్ మహిళలు, పురుషుల ఖో-ఖో జట్ల ఎంపిక పోటీలను ఈ నెల 7న నిర్వహించనున్నారు. కరీంనగర్‌లోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ స్టేడియంలో ఉదయం 10 గంటల నుంచి ఈ ఎంపిక పోటీలను నిర్వహించనున్నామని జిల్లా ఖో-ఖో అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు నటరాజ్ రవి, వై మహేందర్‌రావులు తెలిపారు. ప్రతిభచాటే క్రీడాకారులను ఈనెల చివరి వారంలో నల్గొండ జిల్లా భువనగిరిలో జరగనున్న రాష్ట్రస్థాయి సీనియర్స్ ఖో-ఖో పోటీల్లో పాల్గొనే ఉమ్మడి జిల్లా జట్లకు ఎంపిక చేయనున్నామని వారు పేర్కొన్నారు. కరీంనగర్, సిరిసిల్ల, పెద్దపల్లి, జగిత్యాల జిల్లాల క్రీడాకారులు పోటీల్లో పాల్గొనుటకు అర్హులని పేర్కొన్నారు. క్రీడాకారులు ఆధార్‌కార్డు జిరాక్స్‌తో ఉదయం 10 గంటలకు అంబేద్కర్ స్టేడియంలో రిపోర్టు చేయాలని వారు సూచించారు.

అయోధ్య రామాలయం పేరిట డబ్బుల వసూళ్లు

● పోలీసులకు అప్పగించిన స్థానికులు

● రామాలయం పేరు చెపితే డబ్బులు ఇవ్వకండి : పోలీసులు

హుజూరాబాద్, జనవరి 3: హుజూరాబాద్ పట్టణంలోని సూపర్‌బజార్ రోడ్‌లో కొందరు అర్చకులుగా చెప్పి అయోధ్య రామాలయం పేరిట ఇంటింటికీ తిరుగుతూ డబ్బులు వసూలు చేస్తుండగా స్థానికులు బుధవారం అడ్డుకున్నారు. ఈ విషయాన్ని స్థానికులు బీజేపీ నాయకుల దృష్టికి తీసుకెళ్లగా, హుటాహుటిన వారి వద్దకు బీజేపీ పట్టణాధ్యక్షుడు గంగిశెట్టి రాజు వచ్చి వారిని ప్రశ్నించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని శ్రీకాకుళం జిల్లాకు చెందిన ఐదుగురు అర్చకులుగా చెప్పుకుంటున్నారని గుర్తించారు. ఈ విషయాన్ని పోలీసులకు సమాచారం అందించడంతో వారు వచ్చి అదుపులోకి తీసుకున్నారు. రామాలయం పేరు మీద డబ్బులు వసూళ్లు చేయవద్దని హెచ్చరించారు. ఈ సందర్భంగా గంగిశెట్టి రాజు మాట్లాడుతూ అయోధ్య రామాలయం పేరు మీద ఎవరైనా డబ్బులు అడిగితే రూపాయి కూడా ఇవ్వవద్దన్నారు.

రజనీశ్రీ రాష్ట్రస్థాయి సాహిత్య పురస్కారానికి నవలల ఆహ్వానం

కరీంనగర్ కల్చరల్, జనవరి 3: జాతీయ సాహిత్య పరిషత్ ద్వారా అందించే నటుడు, కవి, నాటక రచయిత, నాట్యాచార్యుడు రజనీశ్రీ రాష్ట్రస్థాయి సాహిత్య పురస్కారానికి నవలలను ఆహ్వానిస్తున్నట్లు పురస్కార కమిటీ కన్వీనర్, పెద్దపల్లి జిల్లా అడిషనల్ కలెక్టర్ జీవీ శ్యాంప్రసాద్‌లాల్, జాతీయ సాహిత్య పరిషత్ అధ్యక్ష, కార్యదర్శులు గాజుల రవీందర్, నంది శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. పురస్కారం కింద ప్రశంసాపత్రం, 10,116 రూపాయల నగదు అందిస్తామని పేర్కొన్నారు. సొంతగా రచించిన నవలలు మాత్రమే పంపాలని, అనువాద నవలలు పోటీకి స్వీకరించబడవని తెలిపారు. జనవరి 1, 2014 నుంచి డిసెంబరు 31, 2023 లోపు ముద్రించిన నవలలను ప్రతీ టైటిల్స్ నాలుగు ప్రతులను పంపాలని కోరారు. ఫిబ్రవరి 10వ తేదీ లోపు గాజుల రవీందర్, ఇంటి నెంబరు 8-3-255/1, రామచంద్రాపూర్‌కాలని, రోడ్ నెం. 12, భగత్‌నగర్, కరీంనగర్-505001 చిరునామాకు నవలలను పంపాలని తెలిపారు. మరిన్ని వివరాలకు 9848255525 లేదా 9490401861 నంబర్లలో సంప్రదించవచ్చని పేర్కొన్నారు.

మల్లన్న జాతరకు పోటెత్తిన భక్తజనం

● స్వామివారికి బోనాలు సమర్పించిన భక్తులు

గొల్లపల్లి, జనవరి 3: గొల్లపల్లి మండలం మల్లన్నపేటలో జరుగుతున్న మల్లికార్జున స్వామి జాతర ఉత్సవాలు భక్తుల కొంగు బంగారంగా మారింది. వివిధ ప్రాంతాల నుంచి భారీగా తరలివచ్చిన భక్తులతో బుధవారం జాతర పోటెత్తింది. భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా బెల్లం పానకంతో వండిన బోనాలను భక్తులు నెత్తిన ఎత్తుకుని ఒగ్గు పూజారుల ఢమరుక నాదాల నడుమ ఆలయం చుట్టూ బోనాలతో ప్రదక్షిణలు చేశారు. శివసత్తుల పూనకాలు, భక్తుల మల్లన్న నామస్మరణలతో ఆలయ పరిసర ప్రదేశాలు మార్మోగాయి. మల్లన్న స్వామికి బోనాలు సమర్పించి తమ ఇష్టదైవానికి ప్రీతిపాత్రమైన పసుపు బెల్లం, బంతి పూలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం గర్భగుడి ఎదుట భక్తులు క్యూలైన్‌లో బారులు తీరి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. కొందరు భక్తులు తమ పిల్లలకు పుట్టు వెంట్రుకలు తీయించగా, మరికొందరు భక్తులు మల్లన్న స్వామికి ఒగ్గు పూజారుల ఆధ్వర్యంలో పట్నాలు వేయించి ప్రత్యేక పూజలు చేశారు. భక్తులు తమ కుల దైవానికి నిలువెత్తు నల్ల బంగారం (బెల్లం) తులాభారం వేయించి భక్తులకు పంచిపెట్టి మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో మౌలిక వసతులు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ సిద్ధంకి నర్సయ్య, ఉప సర్పంచ్ బేర కిశోర్, ఎంపీటీసీ గోస్కుల రాజన్న, సిద్ధంకి మల్లయ్య పాల్గొన్నారు.


ఆలయం చుట్టూ బోనాలతో ప్రదక్షిణలు చేస్తున్న భక్తులు

డ్రంకెన్ డ్రైవ్‌లో ఇద్దరికి జైలు

కోల్‌సిటీ, జనవరి 3: మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న ఇద్దరికి బుధవారం గోదావరిఖని జూనియర్ సివిల్ జడ్జి కోర్టు రెండవ అదనపు న్యాయమూర్తి దుర్గం వెంకటేష్ ఐదు రోజుల జైలు శిక్ష విధించినట్టు రామగుండం ట్రాఫిక్ సీఐ టీ ప్రవీణ్‌కుమార్ తెలిపారు. ఇటీవల నిర్వహించిన డ్రంకెన్ డ్రైవ్‌లో ఇద్దరు మద్యం సేవించి పట్టుబడ్డారని, వారిని కోర్టులో ప్రవేశపెట్టగా ఐదు రోజుల జైలుశిక్ష విధించారని చెప్పారు.

రూ.6,750 పలికిన పత్తి ధర

జమ్మికుంట, జనవరి 3: జమ్మికుంట వ్యవసాయ మార్కెట్లో క్వింటాల్ పత్తి ధర రూ.6,750 పలికింది. బుధవారం మార్కెట్ యార్డుకు 76మంది రైతులు 682 క్వింటాళ్ల విడిపత్తి, నలుగురు రైతులు 13క్వింటాళ్ల గోనె సంచుల్లో విక్రయానికి తీసుకువచ్చారు.

ప్రైవేట్ ట్రేడర్స్ బహిరంగ వేలం పాట ద్వారా గరిష్ఠ ధర రూ.6750, కనిష్ఠ ధర రూ.5,400 చెల్లించి పత్తి కొనుగోళ్లు చేపట్టారు.

పురుగు మందు తాగిన యువకుడు చికిత్స పొందుతూ మృతి

కాల్వశ్రీరాంపూర్, జనవరి 3: అనారోగ్యంతో బాధపడుతూ పురుగుల మందు తాగిన ఓ యువకుడు చికిత్స పొందుతూ మృతి చెందాడు. పోలీసులు, కుటుంబ సభ్యులు చెప్పిన వివరాల ప్రకారం.. కాల్వశ్రీరాంపూర్ మండలం పెగడపల్లి గ్రామానికి చెందిన కన్నూరి రామకృష్ణ(22) గత కొన్ని రోజులుగా కిడ్నీ వ్యాధితో బాధపడుతున్నాడు. దీంతో రామకృష్ణ జీవితంపై విరక్తి చెంది గురువారం ఇంట్లో పురుగుల మందు తాగాడు.

గమనించిన కుటుంబ సభ్యులు రామకృష్ణను కరీంనగర్‌కు తరలించగా ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందాడు. రామకృష్ణ తల్లిదండ్రులు విజయ్, లలితల ఏకైక కుమారుడు ఆత్మహత్య చేసుకోవడంతో వారి రోదనలు మిన్నంటాయి. రామకృష్ణ తండ్రి విజయ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ శ్రీనివాస్ తెలిపారు.

వైన్స్‌షాప్‌లో చోరీ కేసులో నిందితుల పట్టివేత

● ఆటో, రూ.98వేలు స్వాధీనం

రామగిరి, జనవరి 3: మండలంలోని లద్నాపూర్ గ్రామంలోని మహాలక్ష్మి వైన్స్ షాప్‌లో చోరీకి పాల్పడిన నిందితులను పోలీసులు బుధవారం అదుపులోకి తీసుకున్నారు. ఈ మేరకు బుధవారం రామగిరి పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సీఐ సతీష్ ఆధ్వర్యంలో ఎస్ఐ రవీప్రసాద్ వివరాలను వెల్లడించారు. మండలంలోని లద్నాపూర్ వద్ద గల వైన్స్ షాప్‌లో మంగళవారం రాత్రి పెద్దపల్లికి చెందిన వ్యాపారి సయ్యద్ షఫీ ఉద్దీన్, మరో బాలుడు అర్ధరాత్రి షటర్ తాళం పగలగొట్టి లోపలికి చొరబడ్డారు. క్యాష్ కౌంటర్‌లో గల రూ.98 వేలు ఎత్తుకెళ్లారు. బుధవారం వైన్స్ యాజమాని ఫిర్యాదు మేరకు నిందితుల కోసం ప్రత్యేక టీంలు గాలింపు చేపట్టారు. గ్రామంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల పుటేజీలను పరిశీలించి నిందితులు ఉపయోగించిన ఆటో గుర్తించారు. సదరు నిందితులు తిరిగి మంథని వైపు వెళ్తున్నారనే సమాచారం మేరకు పోలీసులు పన్నూరు క్రాస్‌రోడ్‌లో వాహన తనిఖీలు చేపట్టారు. అనుమానాస్పదంగా ఉన్న నిందితులను పట్టుకొని విచారించడంతో నేరం అంగీకరించినట్లు ఎస్ఐ తెలిపారు. వారి వద్ద రూ.98 వేల నగదుతోపాటు ఆటోను స్వాధీనం చేసుకుని వారిద్దరినీ రిమాండ్ తరలించినట్లు పేర్కొన్నారు. చోరీ కేసును ఛేదించిన ఎస్ఐ రవీప్రసాద్, పోలీసులను మంథని సీఐ సతీష్ అభినందించారు.



వివరాలు వెల్లడిస్తున్న ఎస్సై

రాష్ట్ర స్థాయి పోటీలకు విద్యార్థుల ఎంపిక

మానకొండూర్, జనవరి 3 : మండలంలోని శ్రీనివాస్‌నగర్ గ్రామంలో గల కస్తూర్బాగాంధీ విద్యాలయంలో ఎనిమిదో తరగతి చదువుతున్న రమాదేవి అనే విద్యార్థిని రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు ఎంపికైంది. కరీంనగర్ రూరల్ మండలంలోని నగునూర్ క్రీడా ప్రాంగణంలో బుధవారం జరిగిన ఉమ్మడి జిల్లా స్థాయి క్రీడా ఎంపిక పోటీలు జరిగాయి. నాలుగు జిల్లాల నుంచి పలువురు క్రీడాకారులు హాజరు కాగా ఇందులో అత్యుత్తమ ప్రతిభ కనభ కనబరిచిన రమాదేవి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైంది. ఈ నెల 6,7,8 తేదీలలో నిజామాబాద్ జిల్లా ఆర్మూర్‌లో జరిగే రాష్ట్రస్థాయి పోటీలల్లో పాల్గొననుంది. రమాదేవి ఎంపిక పట్ల పాఠశాల ప్రత్యేక అధికారి స్వప్న, వ్యాయామ ఉపాధ్యాయురాలు కోమలత, ఉపాధ్యాయ బృందం అభినందించారు.



రాష్ట్ర స్థాయికి ఎంపికైన విద్యార్థులతో పీఈటీ

వెల్గటూర్‌లో...

వెల్గటూర్: రాష్ట్ర స్థాయి ఎస్‌జీఎఫ్ హ్యాండ్ బాల్ పోటీలకు చెగ్యాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు ఎంపికైనట్లు పీఈటీ అశోక్ తెలిపారు. గుల్లకోట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన జిల్లా స్థాయి అండర్ 17 బాల, బాలికల విభాగంలో చెగ్యాం పాఠశాల విద్యార్థులు రాంచరణ్, వైష్ణవి, రిషిత ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు పేర్కొన్నారు. మహబూబ్‌నగర్ జిల్లాలో నిర్వహించనున్న రాష్ట్ర స్థాయి పోటీల్లో విద్యార్థులు పాల్గొననున్నట్లు తెలిపారు. కాగా విద్యార్థులు రాష్ట్ర స్థాయికి ఎంపిక కావడంతో ప్రధానోపాధ్యాయుడు ప్రభాకర్, ఎస్ఎంసీ చైర్మన్ రాజయ్య, ఉపాధ్యాయులు అభినందించారు.

రాజన్న సేవలో ఎమ్మెల్సీ సత్యవతి రాథోడ్

వేములవాడ, జనవరి 3: వేములవాడ రాజరాజేశ్వరస్వామి వారిని ఎమ్మెల్సీ సత్యవతి రాథోడ్ బుధవారం కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలో పాల్గొన్నారు. అనంతరం నాగిరెడ్డి మండపంలో అర్చకులు ఆశీర్వచనం గావించారు. ఆలయ ప్రొటోకాల్ సూపరింటెండెంట్ సిరిగిరి శ్రీరాములు స్వామి వారి ప్రసాదం అందజేశారు. ఎమ్మెల్సీ మాట్లాడుతూ రాజన్న ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని వేడుకున్నట్లు తెలిపారు. వేములవాడ రాజన్నను దర్శించుకోవడం చాలా ఆనందంగా ఉందన్నారు.



ఎమ్మెల్సీకి ప్రసాదం అందజేస్తున్న సూపరింటెండెంట్ శ్రీరాములు

ఎస్‌యూ డిగ్రీ పరీక్షల్లో 1,931 మంది గైర్హాజరు

గణేశ్‌నగర్, జనవరి 3: శాతవాహన యూనివర్సిటీ పరిధిలో జరుగుతున్న డిగ్రీ మొదటి, మూడో సెమిస్టర్ పరీక్షల్లో బుధవారం 1,931 మంది గైర్హాజరైనట్లు యూనివర్సిటీ పరీక్షల నియంత్రణాధికారి డాక్టర్ ఎన్‌వీ శ్రీరంగ ప్రసాద్ తెలిపారు. మొదటి సెమిస్టర్ పరీక్షలకు 13,526 మంది విద్యార్థులు హాజరు కాగా 1397 మంది గైర్హాజరయ్యారన్నారు. మూడో సెమిస్టర్ పరీక్షలకు 12,803 మంది హాజరు కాగా 534 మంది గైర్హాజరైనట్లు పేర్కొన్నారు.

ఇసుక ట్రాక్టర్ పట్టివేత

గంగాధర, జనవరి 3: అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్‌ను పట్టుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ పుల్ల అభిలాష్ తెలిపారు. నాగిరెడ్డిపూర్ వాగునుంచి ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తున్నట్లు వచ్చిన సమాచారం మేరకు ట్రాక్టర్‌ను పట్టుకుని కేసు నమోదు చేశామని తెలిపారు. మండలంలో అక్రమంగా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.

రాత్రికి రాత్రే ఆలయానికి అడ్డుగా గోడ నిర్మాణం

● పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు

మెట్‌పల్లి, జనవరి 3: పట్టణంలోని త్రిశక్తి ఆలయం ముఖద్వారానికి అడ్డుగా గుర్తు తెలియని వ్యక్తులు రాత్రికి రాత్రే గోడ నిర్మాణం చేశారు. బుధవారం పట్టణంలోని మున్సిపల్ సమీపంలోని త్రిశక్తి ఆలయం తూర్పు దిక్కున ఉన్న గేటుకు అడ్డుగా గుర్తు తెలియని వ్యక్తులు రాత్రికి రాత్రే అక్రమంగా గోడ నిర్మాణం చేపట్టారని నిర్వాహకులు పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఎస్సై చిరంజీవి సంఘటన స్థలాన్ని పరిశీలించి ఆలయంలోని అమ్మవారి దర్శనం కోసం వచ్చే భక్తులు లోపలికి పోవడానికి ముఖద్వారం వద్ద ఏర్పాటు చేసిన గోడను కొంత మేరకు తొలగించారు. ఈ సందర్భంగా ఆలయం చైర్మన్ ద్యావనపల్లి రాజారామ్ మాట్లాడుతూ త్రిశక్తి ఆలయం ముందున్న ఖాళీ స్థలం అన్ని దేవాలయాలకు సంబంధించిందని, ఉదయం ఆలయానికి వచ్చి చూసేసరికి తూర్పు దిక్కున ముఖద్వారానికి అడ్డుగా గోడ నిర్మించి ఉందన్నారు. దీంతో వెంటనే స్థానిక ఎమ్మెల్యే, మున్సిపల్ కమిషనర్, పోలీసులకు సమాచారం అందించామన్నారు. ఎస్సై సంఘటన స్థలం పరిశీలించి ఆలయానికి వచ్చే భక్తుల సౌకర్యార్థం నిర్మించిన గోడను తొలగించారు. అక్రమంగా గోడ నిర్మాణం చేపట్టిన వారిపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేసినట్లు ఆలయం చైర్మన్ తెలిపారు.


మెట్‌పల్లిలోని త్రిశక్తి ఆలయానికి అడ్డుగా నిర్మించిన గోడ

ఆవును వధించిన నిందితుల రిమాండ్

● వివరాలు వెల్లడించిన ఏసీపీ జీవన్‌రెడ్డి

శంకరపట్నం, జనవరి 3: శంకరపట్నం మండలం మొలంగూర్ గ్రామానికి చెందిన గాజుల పద్మ ఆవును పశువుల కొట్టంలో నుంచి తీసుకెళ్లి వధించిన నిందితులను పోలీసులు అరెస్టు చేశారు. బుధవారం కేశవపట్నం పోలీస్‌స్టేషన్‌లో ఏసీపీ జీవన్‌రెడ్డి విలేకరులకు వివరాలు వెల్లడించారు. మొలంగూర్‌కు చెందిన గాజుల పద్మ ఈ నెల 1న సాయంత్రం ఆవును పశువుల కొట్టంలో కట్టేసి తెల్లవారు జామున చూడగా ఆవు కనిపించడం లేదని పోలీస్‌స్టేషన్లో ఫిర్యాదు చేశారు. హుజూరాబాద్ రూరల్ సీఐ సంతోష్‌కుమార్, ఎస్ఐ పాకాల లక్ష్మారెడ్డి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించారు. మంగళవారం సాయంత్రం ఎండీ ఇజాజ్ బేగ్ అలియాస్ సద్దాం, షేక్ తాజ్, మోరె మనోజ్ అనే ముగ్గురు వ్యక్తులను అరెస్టు చేసి విచారించారు. ఈ ముగ్గురు వ్యక్తులు గాజుల పద్మ ఆవును దొంగలించి కోసి మాంసం విక్రయించినట్లు తెలిపారు. మాంసం విక్రయించగా వచ్చిన డబ్బులు రూ.5వేలు, గోవును వధించడానికి వాడిన ఆయుధాలు, ఒక బైక్‌ను వారి వద్ద నుంచి రికవరీ చేసుకున్నట్లు పేర్కొన్నారు. ముగ్గురు నిందితులను మెజిస్ట్రేట్ ముందు హాజరు పరిచారు. జ్యుడీషియల్ రిమాండ్ కోసం హుజూరాబాద్ సబ్‌జైలుకు తరలించారు. గోవధ చట్టరీత్యా నిషేధం ఎవరైనా గోహత్య చేసినా, ట్రాన్స్‌పోర్ట్ చేసినా వారికి సహకరించినా చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని ఏసీపీ జీవన్‌రెడ్డి అన్నారు. 12గంటల్లోపు కేసు ఛేదించి నిందితులను అరెస్టు చేసిన హుజూరాబాద్ రూరల్ సీఐ సంతోష్‌కుమార్, ఎస్ఐ లక్ష్మారెడ్డితో పాటు సిబ్బందిని ఏసీపీ జీవన్‌రెడ్డి అభినందించారు.


వివరాలు వెల్లడిస్తున్న ఏసీపీ జీవన్‌రెడ్డి

విద్యుత్ మోటార్ల దొంగలను పట్టుకున్న రైతులు


నిందితులను విచారిస్తున్న పోలీసులు

జగిత్యాల రూరల్, జనవరి 3: మండలంలోని పలు గ్రామాల్లో దొంగల ముఠా వరుసగా విద్యుత్ మోటార్లను చోరీ చేస్తూ రైతులకు కంటిమీద కునుకులేకుండా చేసింది. దీనిపై 20 రోజుల క్రితం జగిత్యాల రూరల్ స్టేషన్‌లో రైతులు ఫిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు చేశారు. దొంగలను పట్టుకోవడానికి ప్రత్యేక టీమ్‌లు ఏర్పాటు చేసినా దొంగల ఆచూకీ దొరకలేదు. దీంతో రైతులు అప్రమత్తమై దొంగలను కనిపెట్టే పనిలో నిమగ్నమయ్యారు. ఈ క్రమంలో బుధవారం జగిత్యాల మండలంలోని మోతె బైపాస్ నల్లగుట్ట శివారులో ఉదయం ఐదు గంటల సమయంలో ఓ రైతు పొలంలో విద్యుత్ మోటార్‌ను ఎత్తుకెళ్తుండగా రైతులు దొంగలను పట్టుకొని పోలీసులకు అప్పగించారు. జగిత్యాల రూరల్ మండలంలోని జాబితాపూర్, లక్ష్మీపూర్, పొలాస, తిమ్మాపూర్ శివారుల్లో వరుసగా లక్షల విలువ చేసే మోటార్లు ఎత్తుకెళ్లడంతో పంటపొలాలు ఎండిపోయి, రైతులు ఆర్థికంగా నష్టపోయారు. దీంతో రైతులు తీవ్రంగా ఆందోళన వ్యక్తం చేశారు. ఎట్టకేలకు దొంగల ఆచూకీని కనిపెట్టి పోలీసులకు సమాచారం అందించగా సంఘటన స్థలానికి చేరుకున్న జగిత్యాల రూరల్ సీఐ ఆరీఫ్ అలీఖాన్, ఎస్సై సదాకర్ ముగ్గురు విద్యుత్ మోటార్ల దొంగలను అదుపులోకి తీసుకొని విచారణ చేపట్టారు.

పోలీసుల అదుపులో ముగ్గురు నిందితులు

జగిత్యాల మండలంలోని మోతె బైపాస్ శివారులో ఓ రైతుకు చెందిన పొలంలో విద్యుత్ మోటార్‌ను ఎత్తుకెళ్లడానికి ప్రయత్నిస్తున్న దొంగలను రైతులు పట్టుకొని జగిత్యాల రూరల్ పోలీసులకు అప్పగించారు. వీరిలో బోధన్ ప్రాంతానికి చెందిన ఒకరు, జగిత్యాల జిల్లా కేంద్రంలోని జంబిగద్దె ప్రాంతానికి చెందిన ఇద్దరు వ్యక్తులుగా పోలీసులు అనుమానిస్తున్నారు.

ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు



పెద్దపల్లిలో నివాళులర్పిస్తున్న బీఎస్పీ నాయకులు



ఓదెల కస్తూర్బా గాంధీ పాఠశాలలో వేడుకలు..



ముత్తారంలో మహిళ అధ్యాపకులకు సన్మానం..

పెద్దపల్లి కల్చరల్, జనవరి 3 : భారత దేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే మహిళా లోకానికి ఆదర్శమని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి జిల్లెల ప్రశాంత్ పేర్కొన్నారు. సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా జిల్లా కేంద్రంలోని బాలికల కళాశాలలో సావిత్రిబాయి పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. ఆమె చిత్రపటానికి సీఐటీయూ శ్రామిక మహిళ జిల్లా సహాయ కార్యదర్శి జి జ్యోతి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి జిల్లాల ప్రశాంత్, కేవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు మోదుంపల్లి శ్రావణ్‌లు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు ప్రతిమ, రవళి, దీవెన, అనూష, పావని, కావ్య తదితరులు పాల్గొన్నారు. ట్రినిటీ బీఈడీ కళాశాలలో జయంతి వేడు కలు నిర్వహించారు. సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కళాశాల ప్రధానోపాధ్యాయులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

అలాగే పెద్దపల్లి పట్టణంలో బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బీఎస్పీ పెద్దపల్లి అసెంబ్లీ ఇన్‌చార్జి దాసరి ఉష హాజరై వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆమె సావిత్రిబాయి పూలే సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ జిల్లా ఇన్‌చార్జి మొలుమురి చంద్రశేఖర్, మహిళ కన్వీనర్ పూరేల్ల స్వప్నగౌడ్, అసెంబ్లీ అధ్యక్షుడు బొంకురి దుర్గయ్య, ఉపాధ్యక్షుడు నల్లగోపాల్ యాదవ్, అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి సాతురి అనిల్, అసెంబ్లీ మహిళా కన్వీనర్ అముదల అరుణ, జూలపల్లి మండల అధ్యక్షుడు సీపెల్లి కొమురయ్య, నాయకులు బోయ సాది, బీరం రవి, పల్లె ప్రశాంత్, సాతూరి రాజేశం, గాజుల రమేష్, దాసరి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

ఓదెల, జనవరి 3 : ఓదెల మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలతో పాటు కస్తూర్బాగాంధీ హైస్కూల్లో బుధవారం సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ తహసీల్దార్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి సావిత్రిబాయిని ఆదర్శంగా తీసుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ రాజేందర్, ఉపాధ్యాయులు శ్రీనివాస్, అమృత కిషోర్, రమేష్, జైపాల్‌రెడ్డి, రఘుపతి, తోట రవి, సంజీవ్, ఏఎస్ఐ రత్నాకర్, శివశంకర్, రాజేందర్, శ్రావణ్, తిరుపతి, నాయకులు ముంజాల మధుగౌడ్, మార్గ సతీష్‌గౌడ్, రాచర్ల నవీన్ కుమార్, కొంపల్లి సతీష్ కుమార్ పాల్గొన్నారు.

ముత్తారం, జనవరి 3 : మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సావిత్రి బాయి పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మహిళ అధ్యాపకులను సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ లయకత్ అలీ, మేసేజ్ కోఆర్డినేటర్ రాజేశం, రేణుక, శ్రీనివాస్, జయ, బాన్సి, సంపత్‌లతో పాటు పలువురు పాల్గొన్నారు.

ధర్మారం, జనవరి 3: సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను బుధవారం ధర్మారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ధర్మారం ప్రధాన చౌరస్తాలో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేపి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు దేవి జనార్థన్,కాంపెల్లి రాజేశం, కరేటి వేణు, ఓరెం చిరంజీవి, దేవి లక్ష్మీరాజం, సూర్యానారాయణ, కిషోర్. లక్ష్మణ్, మనోహార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కమాన్‌పూర్, జనవరి 3 : దేశ తొలి ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. మండల కేంద్రంలోని ఆపిల్ కిడ్స్ పాఠశాలలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. సావిత్రిబాయి పూలే చిత్రపటానికి ప్రిన్సిపాల్ రాజమణి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కరస్పాండెంట్ చదువు వెంకట్‌రెడ్డి, ఉపాధ్యాయులు భూలక్ష్మీ, శారద, గౌతమి, పద్మ, రాసవి ఉన్నారు.

ఎలిగేడు, జనవరి 3 : మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో బుధవారం సావిత్రిబాయిపూలే జయంతి వేడుకలు నిర్వహించారు. భారత దేశ తొలి మహిళా టీచర్ సావిత్రిబాయిపూలే సేవలను పలువురు కొనియాడారు. కార్యక్రమంలో బూర్ల సింధూజ, గొల్లె కావేరి, అర్షనపల్లి వెంకటేశ్వర్‌రావు, హెచ్ఎంలు గంగ్ర దేవేందర్‌రావు, నరేంద్రచారి, సదయ్య, వెంకటేశ్వర్‌రెడ్డి, పెర్క భీమయ్య, వెంకట్‌రెడ్డి, గడ్డం శ్రీనివాస్, ప్రవీణ్, రాజమౌళి తదితరులు పాల్గొన్నారు.

మంథని, జనవరి 3: అణగారిన వర్గాల్లో అక్షర జ్ఞానాన్ని నింపిన సావిత్రిబాయి పూలే చదువుల తల్లిగా చరిత్రలో నిలిచిపోయారని జడ్పీ చైర్మన్ పుట్ట మధు కొనియాడారు. సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం స్థానిక పోచమ్మవాడ డబుల్ బెడ్‌రూం ఇళ్ల కాలనీలో పుట్ట లింగమ్మ చారిటబుల్ ట్రస్టు ద్వారా సావిత్రిబాయిపూలే విగ్రహ ఏర్పాటు కోసం బుధవారం పుట్ట మధు భూమిపూజ చేశారు. మహిళలకు సావిత్రి బాయి పూలే చరిత్ర పుస్తకాలను పంపిణీ చేసి వాటిని పూర్తి చదవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నేతలు తగరం శంకర్‌లాల్, ఏగోళపు శంకర్‌గౌడ్, ఆసీఫ్, ఇర్ఫాన్, వేల్పుల గట్టయ్య, గర్రెపల్లి సత్యనారాయణ, కనుకరాజ్, బాలయ్య, శ్రీనులు పాల్గొన్నారు.

రామగిరి, జనవరి 3: సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను బుధవారం కృష్ణవేణి, హిల్‌ఫోర్ట్ పాఠశాలల్లో ఘనంగా జరుపుకున్నారు. పాఠశాలల ఆవరణలో ఏర్పాటు చేసిన సావిత్రిబాయిపూలే చిత్రపటాలకు పూలమాలలు వేసి వేడుకలను జరుపుకున్నారు. అనంతరం స్వీట్ల పంపిణీ చేపట్టారు. కరస్పాండెంట్ తిరుపతిరెడ్డి, ప్రిన్సిపాల్ బర్ల శ్రీనివాస్, డైరెక్టర్స్ శ్రీధర్‌బాబు, అనిల్‌కుమార్‌రెడ్డి, రంజిత్‌రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కోల్‌సిటీటౌన్, జనవరి 3: సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు బుధవారం గోదావరిఖనిలో ఘనంగా నిర్వహించారు. ఆలిండియా అంబేద్కర్ యువజన సంఘం, తెలంగాణ అంబేద్కర్ భవన నిర్మాణ కమిటీ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ భవన్‌లో సావిత్రిబాయి పూలే వేడుకలు జరిగాయి. సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొంకూరి మధు, జాతీయ కార్యదర్శి కొంకటి లక్ష్మణ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు కాంపెల్లి సతీష్ సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మైస రాజేష్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో తెలంగాణ అంబేద్కర్ భవన నిర్మాణ కమిటీ చారిటబుల్ ట్రస్ట్ వైస్‌చైర్మన్ శనిగరపు రామస్వామి, ఆలిండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా కోకన్వీనర్లు ఇరుగురాల కిష్టయ్య, పొగుల రంగయ్య, నర్సింగరావు, రాజేశం, రాజేశం పాల్గొన్నారు. సప్తగిరికాలనీలోని రామగుండం మహాత్మా జ్యోతిబాపూలే బాలుర గురుకుల పాఠశాలలో సావిత్రిబాయి పూలే జయంతి నిర్వహించారు. వైస్ ప్రిన్సిపల్ సబితారాణి సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. షేక్‌రహీం, ప్రమీల, అమృత వర్షిని, ప్రవీణ, సత్యకళ, సుధారాణి, శ్రీలత, కనకరాజు, కృష్ణస్వామి, వరప్రసాద్‌రావు, సిబ్బంది పాల్గొన్నారు. శారదానగర్‌లోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో జరిగిన సావిత్రిబాయి జయంతి కార్యక్రమానికి గోదావరిఖని వన్‌టౌన్ ఎస్ఐ సౌజన్య హాజరై సావిత్రిబాయి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. రేణుకుంట్ల ప్రీతం, అధ్యాపకులు, ఏఐఎస్ఎఫ్ నాయకులు రేవంత్, మల్లేష్, సంజయ్, విద్యార్థులు పాల్గొన్నారు. స్థానిక మార్కండేయకాలనీ స్నేహసాహితీ గ్రంథాలయంలో సావిత్రిబాయి పూలే జయంతి నిర్వహించారు. కవి, రచయిత స్నేహసాహితీ గ్రంథాలయం వ్యవస్థాపకుడు ఏలేశ్వరం వెంకటేష్, పొగుల శేఖర్, రాజబెల్లి పోచయ్య, శంకర్, లక్ష్మీనర్సయ్య, ప్రకాష్‌రెడ్డి పాల్గొన్నారు.

రామగుండం అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టండి

- సీఎంను కోరిన ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్

గోదావరిఖని, జనవరి 3: రామగుండం నియోజకవర్గ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కోరారు. గురువారం హైదరాబాద్‌లోని ముఖ్యమంత్రి కార్యాలయంలో జిల్లా ఇన్‌చార్జి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, దేవాదయశాఖ మంత్రి కొండ సురేఖతో కలిసి ముఖ్యమంత్రిని కలిశారు. రామగుండం నియోజకవర్గానికి నిధులు కేటాయించాలని, నియోజకవర్గ అభివృద్ధిపై సమీక్ష సమావేశం నిర్వహించాలని ముఖ్యమంత్రిని కోరగా సానుకూలంగా స్పందించిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఈనెల 9 లేదా 10 తేదీల్లో సమీక్ష సమావేశం నిర్వహిస్తానని హామి ఇచ్చినట్టు మక్కాన్‌సింగ్ చెప్పారు.

రామగుండంలో అవిశ్వాసం లేదు : కోరుకంటి



సమావేశంలో మాట్లాడుతున్న కోరుకంటి చందర్

కోల్‌సిటీ, జనవరి 3: రామగుండం మేయర్, డిప్యూటీ మేయర్లపై అవిశ్వాసం పెట్టవద్దని బీఆర్ఎస్ అధిష్ఠానం ఆదేశాలు ఇచ్చిందని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ ప్రకటించారు. బుధవారం ఎన్‌టీపీసీలో బీఆర్ఎస్ కార్పొరేటర్లతో సమావేశం నిర్వహించారు. 40మంది కార్పొరేటర్లకుగాను 18మంది కార్పొరేటర్లు, కార్పొరేటర్ల భర్తలు హాజరయ్యారు. మేయర్ అనీల్ కుమార్ గైర్హాజర్ కాగా డిప్యూటీ మేయర్ అభిషేక్‌రావు హాజరయ్యారు. ఈ సమావేశంలో కార్పొరేషన్ వ్యవహారాలను కులంకుశంగా చర్చించారు. బీఆర్ఎస్‌కు చెందిన మేయర్, డిప్యూటీ మేయర్ ఉన్నందు వల్ల అవిశ్వాసం పెట్టవద్దని పార్టీ నిర్ణయమని కోరుకంటి పేర్కొన్నారు. దీనిపై కొందరు కార్పొరేటర్లు పార్టీ నిర్ణయానికి అందరం కట్టుబడి ఉంటామని చెబుతూనే మేయర్ అనీల్ కుమార్ పార్టీ సమావేశాలకు హాజరు కావడం లేదని, బీఆర్ఎస్ కార్పొరేటర్లకు సంబంధించిన ఏ పనులు కావడం లేదని పేర్కొన్నారు. ఆయనపై అవిశ్వాసం ప్రకటించడం వల్లే ఆయన పార్టీ సమావేశాలకు హాజరుకావడం లేదని కోరుకంటి పేర్కొన్నట్టు సమాచారం. ఈనెల 6న తెలంగాణ భవన్‌లో పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గ స్థాయి సమావేశం ఉందని, ఆ సమావేశానికి మేయర్ హాజరవుతారని పేర్కొన్నట్టు తెలుస్తున్నది. హాజరుకాకపోతే అక్కడే నిర్ణయం తీసుకుందామని నిర్ణయించారు.

కాగా అవిశ్వాసం ఉండకూడదని పార్టీ నిర్ణయం అయితే మేయర్ ఎన్నిక సందర్భంగా తమకు ఒప్పందం ప్రకారం ఇవ్వాల్సిన డబ్బులు కూడా ఇవ్వాలని మెజార్టీ కార్పొరేటర్లు పేర్కొన్నట్టు తెలుస్తోంది. వీటితో పాటు కార్పొరేషన్‌లో వివిధ విషయాలపై ఈ సమావేశంలో చర్చించారు.

ఇంటింటికి అయోధ్య రాముల వారి అక్షింతలు

పెద్దపల్లి రూరల్, జనవరి 3 : మండలంలోని కొత్తపల్లిలో విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో బుధవారం గడపగడపకు అయోధ్య రాముల వారి అక్షింతలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శిలారపు సత్యం, భక్తులు ఎలబోతారం శంకర్, మెట్టు లింగయ్య, మెట్టు సమ్మయ్య, క్రాంతి, సతీష్, మహేష్, అక్షయ్, విశ్వతేజ, అశ్విన్, రాకేష్ పాల్గొన్నారు.

'ప్రజా పాలన' గ్రామ సభల్లో దరఖాస్తుల వెల్లువ



కుమ్మరికుంటలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే విజయరమణారావు



రామగుండంలో మహిళలతో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ అరుణశ్రీ

సుల్తానాబాద్, జనవరి 3: పేదలకు సంపూర్ణ న్యాయం చేకూర్చడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందని పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణారావు అన్నారు. సుల్తానాబాద్ మండలంలోని సుద్దాల గ్రామంలో ఏర్పాటు చేసిన ప్రజా పాలన గ్రామసభలో బుధవారం ఆయన పాల్గొన్నారు. ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇచ్చిన హామీలన్నింటినీ నెరవేరుస్తామని, ఇందులో ఎలాంటి అపోహలు లేవన్నారు. జడ్పీటీసీ మినుపాల స్వరూప ప్రకాష్‌రావుతో పాటు సర్పంచ్ కాసర్ల అంజలి అశోక్‌రెడ్డి తదితరులు ఎమ్మెల్యేను సన్మానించారు. సింగిల్‌విండో చైర్మన్ గడ్డం మహిపాల్‌రెడ్డి, వైస్‌చైర్మన్ డిల్లేశ్వర్‌రావు, తహసిల్దార్ మధుసూదన్‌రెడ్డి, ఎంపీవో ఫయాజ్‌అలీ, పీఆర్ జేఈ సతీష్, ఎంపీటీసీ నిర్మల,ఉప సర్పంచ్ రాజు, నాయకులు అంతటి అన్నయ్యగౌడ్, దామోదర్‌రావు, సాయిరి మహేందర్, సంపత్, గుండ మురళి తదితరులు పాల్గొన్నారు. గొల్లపల్లి, కనుకుల, మంచరామి, సాంబయ్యపల్లి గ్రామాల్లో కూడా గ్రామసభలు నిర్వహించారు. కాగా, సుల్తానాబాద్ మున్సిపాలిటీ పరిధిలో తొమ్మిది, పదవ వార్డుల్లో నిర్వహించగా కమిషనర్ మల్లికార్జున్, కౌన్సిలర్లు గొట్టం లక్ష్మి, అనుమాల అరుణ బాబురావు పాల్గొన్నారు.

ముత్తారం, జనవరి 3 : మండలంలోని లక్కారంలో బుధవారం ప్రజా పాలన కార్యక్రమం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బాలాజీ కార్యక్రమాన్ని పరిశీలించారు. అర్హులైన ప్రతిఒక్కరూ ప్రజాపాలన కార్యక్రమంలో దరఖాస్తులు సమర్పించాలని కోరారు. ఆయన వెంట పంజాల కుమారస్వామి, హరీష్, జంగ మోహన్‌రెడ్డి, మదాసి రాజయ్య, రమేష్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

ధర్మారం, జనవరి 3: మండలంలోని బొమ్మారెడ్డిపల్లి, దొంగతుర్తి, లంబాడితండ(బి) గ్రామాల్లో బుధవారం ప్రజాపాలన గ్రామ సభలు జరిగాయి. మండలంలో ఇప్పటివరకు 25గ్రామాల్లో జరిగిన ప్రజాపాలన కార్యక్రమంలో 15897మంది అభయహస్తంలో దరఖాస్తులు సమర్పించారు. ఇతర దరఖాస్తులు 2252దరఖాస్తులు వచ్చాయని అధికారులు వివరించారు. డీఆర్‌డీవో, ప్రత్యేక అధికారి శ్రీధర్, ఎంపీడీవో జయశీల, తహసీల్దార్ రజిత, ఎంపీవో రమేష్, సర్పంచ్‌లు తదితరులు పాల్గొన్నారు.

జూలపల్లి, జనవరి 3 : అర్హులైన ప్రతి ఒక్కరికి అభయహస్తం సంక్షేమ పథకాలను అందించేలా కృషిచేస్తామని ఎమ్మెల్యే చింతకుంటా విజయరమణారావు అన్నారు. మండలంలోని కుమ్మరికుంట, కోనరావుపేట గ్రామాల్లో బుధవారం ప్రజాపాలన గ్రామసభలు జరిగాయి. కుమ్మరికుంటలో ఎమ్మెల్యే విజయరమణారావు పాల్గొని ప్రజలు నుంచి దరఖాస్తులను స్వీకరించారు. మండల ప్రత్యేక అధికారులు డీఈవో మాధవి, రంగారెడ్డి, తహసీల్దార్ బషీరుద్దిన్, ఎంపీడీవో వేణుగోపాల్‌రావు,ఎంపీపీ రమాదేవి, ఏవో ప్రత్యూష, ఏపీవో సదానందం, ఏఈలు అశోక్, సుమలత, సర్పంచులు మేచినేని సంతోష్‌రావు, కూసుకుంట్ల మంగా, ఎంపీటీసీ మల్లేశం తదితరులు పాల్గొన్నారు. కోనరావుపేటలో జరిగిన ప్రజా పాలన కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్యాంప్రసాద్‌లాల్ పాల్గొన్నారు.

కమాన్‌పూర్, జనవరి 3 : మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో బుధవారం జరిగిన ప్రజా పాలన కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ ఇనగంటి భాస్కర్‌రావు పాల్గొన్నారు. కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి గాండ్ల మోహన్, మండల ప్రధాన కార్యదర్శి మల్యాల తిరుపతిలు ఉన్నారు.

పెద్దపల్లి రూరల్ జనవరి 3 : మండలంలోని పాలితం, గోపయ్యపల్లి, రాగినేడు, కుర్మపల్లి గ్రామాల్లో ప్రజా పాలన కార్యక్రమంలో అధికారులు దరఖాస్తులు స్వీకరించారు. తహసీల్దార్ రాజ్‌కుమార్, ఎంపీడీవో రాజు, ఎంపీవో సుదర్శన్, ఎంఈవో సురేంద్రకుమార్, ఏపీఎంలు దివ్య, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

ఎలిగేడు, జనవరి 3 : మండలంలోని శివపల్లి, బురహన్‌మియాపేట్ గ్రామాల్లో బుధవారం ప్రజాపాలన కార్యక్రమంలో ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు పాల్గొన్నారు. సర్పంచ్ దుగ్యాల శ్వేతసంతోష్‌రావు, ఆర్‌కె రాజా, నాయకులు, స్పెషల్‌ఆఫీసర్ తిరుపతిరావు, ఎంపీడీవో శ్రీనివాసమూర్తి, తహసీల్దార్ స్వర్ణ, ఎంపీవో అనిల్‌రెడ్డి, ఐకేపీ ఏపీఎం సుధాకర్, కాంగ్రెస్ పార్టీ యువజన కార్యదర్శి దుగ్యాల సంతోష్‌రావు, మండల అధ్యక్షుడు సామ రాజేశ్వర్‌రెడ్డి, కోరుకంటి వెంకటేశ్వర్‌రావు, పీఏసీఎస్ చైర్మన్ గోపు విజయభాస్కర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రామగిరి, జనవరి 3: మండలంలోని కల్వచర్ల, లద్నాపూర్, లొంకకేసారం గ్రామాల్లో ఏర్పాటు చేసిన ప్రజాపాలనకు దరఖాస్తులు వెల్లువెత్తాయి. కల్వచర్లలో 1634, లొంకకేసారంలో 178, లద్నాపూర్‌లో 652 వివిధ పథకాల కోసం లబ్ధిదారులు దరఖాస్తులు చేసుకున్నారు. ఎంపీపీ ఆరెల్లి దేవక్క, స్పెషల్‌అధికారి సాయినాథ్, తహసీల్దార్ రాంచందర్‌రావు, ఎంపీడీవో రమేశ్,ఏవో బూక్యామోహన్, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

కోల్‌సిటీ, జనవరి 3: ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను లబ్దిదారులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు) అరుణశ్రీ సూచించారు. రామగుండం కార్పొరేషన్‌లో బుధవారం 33, 34, 35, 36, 37, 39, 40డివిజన్లలో ప్రజాపాలన సభలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ లబ్దిదారులు ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను వినియోగించుకోవాలని, వార్డు సభల్లో లబ్దిదారులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా చూడాలని అదనపు కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో మేయర్ బంగి అనీల్ కుమార్, మున్సిపల్ కమిషనర్ సీహెచ్ నాగేశ్వర్, డిప్యూటీ కమిషనర్ త్రియంబకేశ్వర్‌తో పాటు వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

'రాష్ట్రానికి ఆదర్శంగా సుల్తానాబాద్ పీఏసీఎస్'

సుల్తానాబాద్, జనవరి 3: రైతులకు ఉత్తమ సేవలను అందిస్తున్న సుల్తానాబాద్ సహకార సంఘం రాష్ట్రంలోనే ఆదర్శంగా నిలిచిందని ఎమ్మెల్యే విజయరమణారావు అన్నారు. సుల్తానాబాద్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పాలకవర్గం ఆధ్వర్యంలో బుధవారం ఎమ్మెల్యేను సన్మానించారు. సంఘం అభివృద్ధి, సేవలు, అవార్డుల గురించి కేడీసీసీబీ డైరెక్టర్ శ్రీగిరి శ్రీనివాస్, సీఈవో బూరుగు సంతోష్‌కుమార్ ఎమ్మెల్యేకు వివరించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశంలోని పలు సహకార సంఘాలు, అధికారులు సంఘాన్ని సందర్శిస్తుండడం గర్వకారణమన్నారు. కార్యక్రమంలో డైరెక్టర్లు పన్నాల రాములు, ఓదెలు, సురేష్‌రెడ్డి, తెలుకుంట సుగుణాకర్, లచ్చయ్య, పద్మ, రాజయ్య, పోచమ్మ, కమలమ్మ, గోపాల్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జిని కలిసిన పెర్క శ్యామ్



దీప దాస్ మున్షికి పూల మొక్క అందిస్తున్న పెర్క శ్యామ్

పెద్దపల్లి, జనవరి3 (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి దీప దాస్ మున్షిని బుధవారం టీపీసీసీ కార్యదర్శి, పెద్దపల్లి పార్లమెంట్ నాయకుడు పెర్క శ్యామ్ హైదరాబాద్‌లో మర్యాద పూర్వకంగా కలిసి పూల మొక్కను అందించారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో పెద్దపల్లి నుంచి తాను పోటీ చేసేందుకు అవకాశం కల్పించాలని కోరారు. దీంతో ఆమె సానుకూలంగా స్పందించి పార్టీ కోసం కష్టపడే వారిని అధిష్ఠానం గుర్తిస్తుందని అన్నారని శ్యామ్ తెలిపారు.

విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షుడిగా రాజేశం

పెద్దపల్లి రూరల్, జనవరి 3: పెద్దపల్లి మండలం తుర్కలమద్దికుంట గ్రామ విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షుడిగా చెల్లోజు రాజేశంను బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామ శాఖ ఉపాధ్యక్షులుగా సత్యానారాయణ, ప్రధాన కార్యదర్శిగా బ్రాహ్మణపల్లి లక్ష్మణ్, సహాయ కార్యదర్శిగా సుద్దాల సంతోష్, కోశాధికారిగా బ్రాహ్మణపల్లి శంకరయ్య, చెల్లోజు సుదర్శనంను ఎన్నుకున్నారు.

మృతుడి కుటుంబానికి పరామర్శ

ముత్తారం, జనవరి 3: ముత్తారం మండలం లక్కారం గ్రామంలో ఇటీవల మరణించిన గ్రామ మాజీ అధ్యక్షులు దశరథం రాంబాబు తల్లి మరణించగా నాగేనేని జగన్‌మోహన్‌రావు వారి కుటుంబాన్ని పరామర్శించి సానుభూతి తెలిపారు. వారి వెంట కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పంజాల కుమారస్వామి, యూత్ అధ్యక్షులు హరీష్, మోహన్‌రెడ్డి, రాజయ్య, రమేష్, ఓంకార్, బత్తుల కుమార్, ఐతం రాజు, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర మంత్రిని కలిసిన ధర్మారం బీజేపీ నాయకులు



కిషన్‌రెడ్డిని కలిసిన బీజేపీ నాయకులు

ధర్మారం, జనవరి3: హైదరాబాద్‌లో బుధవారం కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డిని ధర్మారం మండల బీజేపీ నాయకులు కలిశారు. పార్టీ పటిష్ఠత గురించి నాయకులతో ఆయన చర్చించారు. వికాసిత్ భారత్ సంగ్రామ యాత్రలో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాల గురించి ప్రజలకు వివరించాలని కిషన్‌రెడ్డి సూచించారు. కిషన్‌రెడ్డిని కలిసిన వారిలో మండల బీజేపీ అధ్యక్షుడు గుజ్జుల వేణుగోపాల్‌రెడ్డి, నాయకులు తీగుల్ల సతీష్‌రెడ్డి, సందనవేని లక్ష్మణ్, రమేష్, కిరణ్, బాలక్రిష్ణ, నాగరాజు., వెంకటేష్, వెంకటేశం, కొమురేశ్, ప్రణీత్ తదితరులు ఉన్నారు.

ముఖ్యమంత్రిని కలిసిన 'కాసిపేట'

గోదావరిఖని, జనవరి 3: ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని బుధవారం హైదరాబాద్‌లో మాజీ ఎమ్మెల్యే కాసిపేట లింగయ్య కలిశారు. ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డికి లింగయ్య అభినందనలు తెలియజేశారు. ముఖ్యమంత్రిని కలిసిన విషయంలో ఎలాంటి రాజకీయ ప్రాధాన్యత లేదని కాసిపేట తెలిపారు. కేవలం తనకు చిరకాలంగా ఉన్న అనుబంధం మేరకే రేవంత్‌రెడ్డిని కలిసినట్టు లింగయ్య పేర్కొన్నారు. అయితే కాసిపేట లింగయ్య ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కలువడం పెద్దపల్లి పార్లమెంట్ రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.

తెలుగు మహాసభలకు కవి మల్లయ్య మహర్షికి ఆహ్వానం

కమాన్‌పూర్, జనవరి3: మండలంలోని రొంపికుంట గ్రామానికి చెందిన రైతు, కవి రచయిత, సామాజిక కార్యకర్త కూచన మల్లయ్య మహర్షికి ఆంధ్రప్రదేశ్‌లోని ఆంధ్ర సారస్వత పరిషత్తు-చైతన్య విద్యా సంస్థలు సంయుక్త ఆధ్వర్యంలో జరిగే రెండో అంతర్జాతీయ తెలుగు మహాసభల కవి సమ్మేళనానికి ఆహ్వానం అందింది. ఈనెల 5,6,7 తేదీల్లో ఏపీలోని తూర్పు గోదావరి జిల్లా రాజమహేంద్రవరం డైట్ కళాశాల ప్రాంగణంలో జరగనుంది.


ప్రభుత్వ పాఠశాలల్లో అల్పాహారం

పెద్దపల్లి రూరల్, జనవరి 3: మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు ప్రభుత్వం అమలు చేస్తున్న అల్పాహార కార్యక్రమాన్ని ఎంపీ డీవో రాజు, ఎంఈవో సురేంద్రకుమార్‌లు ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీవో సుదర్శన్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కన్నుల పండువగా అయ్యప్ప పడిపూజ

కమాన్‌పూర్, జనవరి 3: మండల కేంద్రంలోని ఆదివరాహస్వామి ఆలయంలో మంగళవారం రాత్రి పడిపూజ కార్యక్రమం కన్నుల పండువగా జరిగింది. మండల కేంద్రానికి చెందిన కోలేటి నాగభూషణం ఆధ్వర్యంలో ఈ పడిపూజ కార్యక్రమం జరగగా అయ్యప్ప భక్తులు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు కోలేటి రమేష్, మాజీ ఎంపీపీ కోలేటి తిరుపతి, ఆర్యవైశ్య సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు తాటిపల్లి శ్రీనివాస్, కోలేటి అంజయ్యలు పాల్గొన్నారు.

రైల్వే గేట్ మూసివేత.. ప్రయాణీకుల ఇబ్బందులు



రైల్వేగేట్ వద్ద జరుగుతున్న ట్రాక్ పునరుద్ధరణ పనులు

సుల్తానాబాద్, జనవరి 3: సుల్తానాబాద్ పట్టణంలోని గొల్లపల్లి రైల్వేగేట్ వద్ద ట్రాక్ పునరుద్ధరణ పనుల కారణంగా అధికారులు గేట్‌ను మూసివేశారు. దీంతో ఈ దారిగుండా ఓదెల, కాల్వశ్రీరాంపూర్‌తో పాటు కరీంనగర్ జిల్లాలోని జమ్మికుంట, వరంగల్, హన్మకొండ పట్టణాలకు వెళ్లాల్సిన వాహనదారులు ఇబ్బందులు పడ్డారు. ట్రాక్ మరమ్మతు విషయం ముందుగా తెలియని వారు ఇక్కడికి వచ్చి గేట్ మూసివేసి ఉండడంతో ఇబ్బందులు పడ్డారు. మళ్లీ వెనక్కు ఎటు వెళ్లాలో.. ఎలా వెళ్లాలో తెలియక అవస్థలు పడ్డారు. ట్రాక్ పనులు ఈనెల 3నుంచి 12వరకు కొనసాగనుండగా, అప్పటి వరకు గేట్ మూసి ఉంటుంది.



రెండు రోజులు నీటి సరఫరాకు అంతరాయం

యైటింక్లయిన్‌కాలనీ, జనవరి 3: కాలనీ, పోతనకాలనీ ఉద్యోగుల క్వార్టర్లకు రెండు రోజులు నీటి సరఫరా నిలిపివేయనున్నట్టు ఆర్జీ-2 అధికార ప్రతినిధి రాజేంద్రప్రసాద్ ప్రకటనలో పేర్కొన్నారు. ఆర్జీ-1 సీహెచ్‌పీ సమీపంలో పైపులైన్ మరమ్మతులు చేస్తున్న దృష్ట్యా 4, 5 తేదీల్లో నీటి సరఫరాకు అంతరాయం ఏర్పడనున్నదని తెలిపారు. కాలనీ వాసులు నీటిని పొదుపుగా వాడుకోవాలని రాజేంద్రప్రసాద్ సూచించారు.

ఉత్పత్తి లక్ష్యాల పెంపునకు ప్రణాళికలు

మందమర్రి టౌన్, జనవరి 3: సింగరేణి లో 2023-24 ఆర్థిక సంవత్సరానికి నిర్దేశించిన వార్షికఉత్పత్తి లక్ష్యాలసాధనకు యాజమాన్యం ప్రధాన దృష్టి సారించింది. సింగరేణి వ్యాప్తంగా 11ఏరియాలకు 78మిలియన్ టన్నుల టార్గెట్ నిర్దేశించింది. 3నెలల్లో ఏరియాలవారీగా లక్ష్యాలను పెంచడంతో పాటు అదనపు ఉత్పత్తి సారించాలని ప్రధాన దృష్టి కేంద్రీకరించింది.

సంస్థను దేశంలో అగ్రగామిగా నిలుపుదాం

- కొత్త గనులు, సంక్షేమం విస్తరణ - సీఎండీ బలరాం



సీఎండీగా బాధ్యతలు స్వీకరిస్తున్న బలరాం

గోదావరిఖని, జనవరి 3: తెలంగాణ కొంగు బంగారం సింగరేణి సంస్థను అన్ని రంగాల్లో దేశంలో అగ్రగామి సంస్థగా నిలపడానికి కృషి చేస్తానని సింగరేణి సీఎండీ ఎన్ బలరాం అన్నారు. సీఎండీ నియామకం అనంతరం బుధవారం హైదరాబాద్ సింగరేణి భవన్‌లో బలరాం అధికారికంగా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కలకు కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో సింగరేణిలో కొత్త గనులను ప్రారంభించుకోవడంతో థర్మల్, సోలార్ విద్యుత్‌ను మరింత విస్తరింపచేస్తామని ఆయన చెప్పారు. రాష్ట్రంలోని థర్మల్ విద్యుత్ కేంద్రాలన్నింటికి గరిష్ఠ విద్యుత్ వినియోగం ఉన్న సమయంలో కూడా బొగ్గు కొరత లేకుండా బొగ్గు సరఫరా చేయడానికి సంసిద్ధంగా ఉన్నామని బలరాం చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వ దిశా నిర్దేశం మేరకు కార్మిక సంక్షేమానికి పెద్దపీట వేయనున్నామని, రక్షణ పట్ల మరింత శ్రద్ధ వహిస్తామని బలరాం పేర్కొన్నారు. సింగరేణి సంస్థ అభివృద్ధితోపాటు సమీప గ్రామాల, ప్రాంతాల అభివృద్ధికి కూడా ప్రాధాన్యతనిస్తామన్నారు. సంస్థలో ఉన్న ఖాళీ పోస్టులను వెంటనే గుర్తించి భర్తీ చేస్తామని చెప్పారు. ఈ ఏడాది నిర్దేశించుకున్న 700 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తిని సాధించాలంటే ఉత్పాదకతను పెంచుకోవాల్సిన అవసరం ఉన్నదని, ఇందు కోసం అధికారులు, ఉద్యోగులు, కార్మిక సంఘాల నాయకులు యాజమాన్యానికి సహకరించాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా సీఎండీని సింగరేణి మాజీ డైరెక్టర్ పవిత్రణ్‌కుమార్, ఉత్తర ప్రదేశ్ ఐఏఎస్ క్యాడర్ అధికారి శ్రీనివాస్, సెంట్రల్ కోల్డ్‌ఫీల్డ్ చైర్మన్, కోల్ ఇండియా డైరెక్టర్(టెక్నికల్) బీ వీరారెడ్డి, సింగరేణి డైరెక్టర్లు కే శ్రీనివాస్, ఈ వెంకటేశ్వర్‌రెడ్డి, జే అల్విన్, ఎం సురేష్, జీఎం(సేఫ్టీ) గురువయ్య, సింగరేణి అధికారుల సంఘం కార్యదర్శి ఎన్‌వీ రాజశేఖర్‌రావు, సింగరేణి అధికారులు, ఉద్యోగులు పెద్ద ఎత్తున అభినందించారు.